ఇందిరమ్మ ఇంట్లో తొలి దీపావళి సంబరాలు

- లబ్ధిదారు ఇంట ఆనందోత్సాహాల మధ్య టపాసులు కాల్చిన ప్రజాప్రతినిధులు..



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 09/ అక్షరం న్యూస్:
మండలంలోని కొప్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఎట్యాల మంజుల నివాసంలో ఆదివారం తొలి దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉపసర్పంచ్ మిర్యాల రాణి రాజు, వార్డు సభ్యులు సంగే శ్రీనివాస్, తూముల చిరంజీవి కలిసి టపాసులు కాల్చి సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలోనూ దీపావళి వేడుకలు నిర్వహించి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాయని సొంతింటిలో తొలి దీపావళి జరుపుకోవడం లబ్ధిదారు కుటుంబానికి మరపురాని అనుభూతి అని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రజాప్రతినిధులు తమ ఇంటికి వచ్చి దీపావళి సంబరాల్లో పాల్గొనడంతో లబ్ధిదారు కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

తల్లాడలో ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 9(అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం తల్లాడ మండల రింగ్ రోడ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండలం అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, తల్లాడ మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, దిరిశాల నరసింహారావు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని, ఈ రాష్ట్రం ఆయన ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, టౌన్ షాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళమురళి కృష్ణ నివాసంలో ఘనంగా దీపావళి సంబరాలు..



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)
వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ నివాసంలో దీపావళి పండుగవేడుకలు ఆనందోత్సాహాల మధ్యఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైరా పట్టణ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని ఆకాంక్షించారు వేడుకలలో చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణకూతురు డాక్టర్ లోహిత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్లలో తొలి దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉంది.
- మంత్రి పొన్నం ప్రభాకర్...



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ నవంబర్ 09/అక్షరం న్యూస్:-
పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు చిదురాల రమ నివాసంలో ఆదివారం నిర్వహించిన తొలి దీపావళి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి కుటుంబ సభ్యులతో పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడతలో దాదాపు రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని పేద కుటుంబాలు సొంతింట్లో తొలి దీపావళి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు అనేది జీవితకాల స్వప్నమని దానిని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇళ్లు, గుడిసెల్లో నివసించే వారికి 500, అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి 500, అదనంగా మరో వెయ్యి ఇళ్లు కలిపి మొత్తం 5,500 ఇళ్లను కేటాయించినట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చే వరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో తొలి దీపావళి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇంట్లో తొలి పండుగ జరుపుకుంటున్న పేద కుటుంబాల జీవితాల్లో సంతోషం వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, యూత్ మండల శాఖ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఆదరి రవి, గుడి కందుల రాజు, పోగుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)
తెలంగాణలో ఈ ఏడాది దీపావళి పండుగ ఆదివారం ప్రత్యేకతను సంతరించుకుంది. దీపావళి పండుగ అంటే నిజమైన అర్థం ఏమిటో చాటిచెబుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మానవీయతకు ప్రతీకగా నిలిచారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పర్యటిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి 'మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి' కార్యక్రమంలో పాల్గొని వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది దీపావళి తనకు ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు."ఒకరి జీవితాల్లో మరొకరు ఆనందాన్ని నింపినప్పుడే దీపావళి పండుగకు నిజమైన సార్థకత చేకూరుతుంది. సమాజంలోని నిరుపేదలు, బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందినప్పుడే ప్రగతికి నిజమైన అర్థం ఉంటుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనం" అని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ఈ దీపావళి సందర్భంగా తన ఆకాంక్షను వ్యక్తం చేస్తూ.. "ఏ ఒక్క ఇల్లు ఆశలు లేని గృహంగా మిగిలిపోకూడదు. ఏ ఒక్క కుటుంబం అభివృద్ధి ఫలాలకు దూరం కాకూడదు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ ఆనందం, సంతోషం, అవకాశాల వెలుగులు చేరాలి" అని ఆకాంక్షించారు. 2023లో తాను చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని గుర్తుచేసుకుంటూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత నిరుపేదలకు సొంత ఇళ్లు నిర్మించి ఇస్తామని మాట ఇచ్చానని భట్టి విక్రమార్క తెలిపారు.''గతంలో శిథిలావస్థకు చేరిన గుడిసెలు, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగించిన పేద కుటుంబాలకు నేడు పక్కా ఇళ్లు అందాయి. ఆ కుటుంబాలు తమ సొంత ఇళ్లలో దీపావళి జరుపుకుంటుండటం నాకు ఎంతో ఆనందంగా ఉంది. దీపావళి పర్వదినాన సొంతింటి కల నెరవేరిన కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకోవడం నా జీవితంలో ప్రత్యేకమైన అనుభూతి" అని పేర్కొన్నారు.ఆదివారం మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల్లోని ఎనిమిది గ్రామాల్లో ఉప ముఖ్య మంత్రి పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలను స్వయంగా కలుసుకుని, తమ జీవితాల్లో తొలిసారిగా సొంతింటిలో దీపావళి పండుగ జరుపుకుంటున్న వారి సంతోషంలో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా బంజారా గ్రామంలో రెడ్డిబోయిన నాగమణి కుటుంబంతో, పెద్దగోపవరం గ్రామంలో మోదుగు సీతారాజ్యం కుటుంబంతో, దెందుకూరులో ముప్పసాని కృష్ణవేణితో, మల్లారంలో యందర్తి ఆచారావుతో, రాయన్నపేటలో ప్రసంగి గోపితో, పొద్దుటూరులో రెల్లా రాశితో, వి.వి. కిష్టాపురంలో పరికపల్లి గంగాభవానితో, ముదిగొండ గ్రామంలో కటారి శ్రీలత కుటుంబంతో కలిసి 'మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి' వేడుకలను భట్టి విక్రమార్క ఘనంగా జరుపుకున్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి సంతోషాల్లోనూ భాగస్వాములవుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తోందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

ఘనంగా ఆర్.జె.సి. కృష్ణ పుట్టిన రోజు వేడుకలు



ఖమ్మం/ టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)
ఎస్.బి.ఐ.టి.- ఆర్.జె.సి. విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ, సీనియర్ బీఆరఎస్ నాయకులు, మాజీ ఎ.ఎం.సి. చైర్మన్, జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో సేవా కార్యక్రమాలు, ఆత్మీయ సత్కార కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్ణభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్.బి.ఐ.టి) కళాశాలకు చెందిన విద్యార్థులు దాసరి దుర్గ భవాని వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి వృద్ధులతో కొంత సమయం గడిపి, వారికి ఒక రోజు భోజన వితరణకు విరాళం అందించారు. వృద్ధుల పట్ల ఆప్యాయత, గౌరవభావాలను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల్లో సేవా దృక్పథం, మానవతా విలువలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఇదే కార్యక్రమంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మరియు ఎఫ్.ఎం. రేడియోని ప్రారంభించారు. అదేవిధంగా, గుండాల కృష్ణ తో పాటు పలువురు బీఆరఎస్ నాయకులు బల్లేపల్లిలోని ఆశ్రమంలో ఉన్న మానసిక దివ్యాంగుల నివాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వారితో ఆప్యాయంగా గడిపారు. వారి సంక్షేమాన్ని తెలుసుకుని, మానవీయ దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మున్నూరుకాపు భవన్‌లో మున్నూరుకాపు జె.ఎ.సి. మున్నూరుకాపు సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుండాల కృష్ణని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వివిధ నియోజక వర్గ సీనియర్ బి.ఆర్.ఎస్. నాయకులు నియోజక వర్గాల వారీగా వైరా , ఇల్లెందు, మధిర , సత్తుపల్లి , కొత్తగూడెం, ఖమ్మం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బీఆరఎస్ పార్టీ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృష్ణ అందించిన విశేష సేవలను, రాజకీయ ప్రస్థానంలో ఆయన పోషించి కీలక పాత్రను కొనియాడారు. ప్రజలతో మమేకమవుతూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ప్రశంసించారు. విద్యారంగంలో ఎస్.బి.ఐ.టి., ఆర్.జె.సి విద్యాసంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, వారి భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాజకీయ, విద్యా, సామాజిక రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.జన్మదిన వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా, వృద్ధులకు అన్నదానం, దివ్యాంగుల సంక్షేమం, సామాజిక ఆత్మీయత వంటి సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆయన సేవా భావానికి,మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం, విద్యతో పాటు మానవీయ విలువలను పెంపొందించడం వంటి గొప్ప సందేశాన్ని అందించారు.గుండాల కృష్ణ ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, విద్యా, రాజకీయ, సామాజిక రంగాల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

బాలభారతి విద్యాలయంలో ప్రత్యేక నాటక, ఏకపాత్రాభినయం..

- శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహణ. ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

కథ ఒక ఆలోచన. నాటిక దానికి ప్రాణం. . తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్న ప్రముఖ రంగస్థల కళాకారులు, రచయిత, రిషి వ్యాలీ స్కూల్ మదనపల్లె గోమఠం రంగాచార్యులు విద్యార్థులతో గడిపి, కథ రాయడం నుంచి దానిని నాటికగా మలచడం వరకు మొత్తం ప్రయాణాన్ని సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. పిల్లలు ఊహను అక్షరాలుగా మార్చడం, పాత్రలకు జీవం పోయడం, మాటల్లోని భావాన్ని వేదికపై ప్రదర్శించడం ఎలాగో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.మంచి కథకు పెద్ద పదాలు అవసరం లేదు, నిజాయితీ, కల్పన, ఒక స్పష్టమైన సందేశం ఉంటే చాలు. ఆ కథను మాటలతో, కదలికలతో, భావోద్వేగాలతో నాటికగా మార్చినప్పుడు, అది పిల్లల జీవితంలో ఒక జ్ఞాపకంగా మిగిలిపోతుందని గోమఠం రంగాచార్యులు వివరించారు.ప్రత్యేక అతిథి తల్లాడ మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర ప్రసాద్ పాల్గొని విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడం విద్యాభివృద్ధిలో ఎంతో కీలకమని,కథలు, నాటికల వంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు తమలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, దానిని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.పాఠ్యాంశాలతో పాటు సృజనాత్మక రంగాల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దడం మా పాఠశాల నిరంతర లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, భావ ప్రకటనా సామర్థ్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆశిస్తూ భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక శిబిరాలు, సాహిత్య మరియు రంగస్థల కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కెఎస్ ఎం విద్యాసంస్థలు కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి రాధా , కోటగిరి శ్రావణి , ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు , తెలుగు పండితుడు ప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కిసాన్ సభ జాతీయ మహాసభలు

- జయప్రదం కోరుతూ వినూత్న రీతిలో ప్రచారం ..




ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9(అక్షరం న్యూస్)

వైరా:- నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ లో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ వైరా సుందరయ్య నగర్ లో మహిళలు, మహిళ రైతులు వినూత్న ప్రచారం నిర్వహించారు.వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు వడ్లు, వైట్ రైస్,రెడ్ రైస్ , పెసలు, మినుములు, కందిపప్పు, మైసూరు పప్పు, పత్తి తో వినూత్నంగా తయారు చేసిన చిత్రపటం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. సమిష్టిగా మహిళలు దీపాలు వెలిగించి, దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో మార్పులు ఎన్ని వచ్చినా మహిళా రైతులకు సరైన గుర్తింపు లేదు అన్నారు. మహిళ రైతులు సేద్యం లో ఉన్న భూమి పైన హక్కులు లేకపోవడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నారు అని అన్నారు. వ్యవసాయంలో భాగస్వామ్యం ద్వారా కుటుంబ అభివృద్ధి తోపాటు, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో మహిళల రైతు భాగస్వామ్యం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానం కు వ్యతిరేకంగా సమైక్య రైతు ఉద్యమం అవసరం అని అఖిల భారత కిసాన్ సభ 36 వ జాతీయ మహాసభలు తెలంగాణ రాష్ట్రం నల్గొండ లో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతాయి అని 15 వ తేదీ జరిగే రైతు బహిరంగ సభ లో రైతులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణవేణి, తోట పద్మా, మాదినేని రజనీ, సత్యవతి, చెరకు మల్లి నిర్మల,అరుణ,పాకలపాటి బేబీ, విజయలక్ష్మి,రాధమ్మ, శ్రీదేవి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్కల స్వైర విహారం...

- సర్పంచ్ తో పాటు పలువురికి గాయాలు



చిగురు మామిడి/ నవంబర్ 09, అక్షరం న్యూస్,

చిగురు మామిడి మండలంలోని రేకొండ గ్రామంలో సోమవారం పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామ సర్పంచ్ అల్లపు సంపత్ తో పాటు గ్రామానికి చెందిన దుడ్డేల రాజవ్వ, బూదవ్వ, లతోపాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికారులు తక్షణమే స్పందించి కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

కొనిజర్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన,డి.హరిత..

- శుభాకాంక్షలు తెలిపిన వైరా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం..



ఖమ్మం/కొనిజర్ల నవంబర్ 9 (అక్షరం న్యూస్)

కొనిజర్ల నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా డి. హరిత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం వైరా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవబత్తిని సీతారాములుమాట్లాడుతూ కొనిజర్ల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నూతన ఎస్సై కృషి చేయాలని ఆకాంక్షించారు. పోలీస్ – ప్రెస్ మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. నూతన ఎస్సై హరిత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరంగా మండలంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ షాకీర్, ఉపాధ్యక్షులు వాకదాని శ్రీకాంత్, గొడ్ల నరసింహారావు, తుప్పతి రవికుమార్ ఉన్నారు.

ఘనంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

- మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులు ఆధ్వర్యంలో
- ఘనంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...
- జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న..
- వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని కేక్‌కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరికీ బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, వారికి సేవా భావంతో పండ్లు, ఆహార పదార్థాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ళ గంగారావు ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,డిస్ట్రక్ట్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ,కాంగ్రెస్ టౌన్ ,మండల అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు , శీలం చంద్రశేఖర్ రెడ్డి , పొడిలా హరినాధ్ ,ఉంద్రు శ్యాంబాబు ,కొల్లి రమేష్ ,వాసిరెడ్డి రమేష్ ,కర్నాటి హనుమంతురావు ,పువ్వాళ్ళ రాము ,తోటకూర శ్రీకాంత్, అన్వార్ ,భీక్యా ,బత్తుల ఏడుకొండలు , తేళ్లూరి వీరయ్య ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి మోడల్ స్కూల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ..



ఖమ్మం/పెనుబల్లి నవంబర్ 9 (అక్షరం న్యూస్)

టేకులపల్లి: పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన లైబ్రేరియన్, కంప్యూటర్ టీచర్, ఆర్ట్ టీచర్,యోగా టీచర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్టు ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్‌టి బి రూపస్ ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అనుమతుల మేరకు పై ఉద్యోగాల అప్లికేషన్లు మోడల్ స్కూల్ నందు సమర్పించవలెను. డిగ్రీ స్థాయిలో లైబ్రరీ సైన్స్ చదివిన అభ్యర్థులు లైబ్రేరియన్ పోస్టుకు, బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తోపాటు యోగా స్పెషలైజేషన్ యోగా సర్టిఫికెట్ కలిగిన వాళ్లు యోగా టీచర్ కు,డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ అప్లికేషన్ చదివిన వాళ్ళు కంప్యూటర్ టీచర్ కు,డిగ్రీ స్థాయిలో ఫైన్ ఆర్ట్స్ చదివిన వాళ్లు ఆర్ట్ టీచర్కు అప్లై చేసుకోవాలని నిబంధనలు రూపొందించబడినవి. ఆ నిబంధనలకు తగినట్లు నోటిఫికేషన్ చూసుకొని దరఖాస్తులు మోడల్ స్కూల్ టేకులపల్లి నందు సమర్పించాలని ప్రిన్సిపల్ గారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు జిల్లా విద్యాశాఖ ఇచ్చిన నోటిఫికేషన్ పరిశీలించాలని కోరారు. ఈనెల 9,10,11 తేదీలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్క్రూటినీ చేస్తారు.ఆ తరువాత ఎంపిక చేసిన అభ్యర్థులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కూడా ఉంటుందని తెలియజేశారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీలను తర్వాత ఖరారు చేస్తారు అన్నారు. కావున అభ్యర్థులు నిర్దీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థుల కొరకు నోటిఫికేషన్లు దానిలోని వివరాలను మోడల్ స్కూల్ నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు.

పాలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు..

- పలుచోట్ల కేక్ కట్ చేసిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

ఖమ్మం:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు పాలేరు నియోజకవర్గంలో ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'మా ఇందిరమ్మ ఇంట దీపావళి' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.పలుచోట్ల కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలతో పాటు సీఎం జన్మదిన వేడుకలు కూడా జరగడంతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. మంత్రి పొంగులేటి స్వయంగా వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ సంబరాలలో పాల్గొన్నకేశవాపురం గ్రామఉపసర్పంచ్ సాదం. రమేష్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9(అక్షరం న్యూస్)

తల్లాడ మండలం కేశవాపురం గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ వేడుకలకు కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల సమక్షంలో ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిని ఆనందంగా అలంకరించి, దీపాలు వెలిగించి, టపాసులు కాలుస్తూ దీపాలు పండుగ సంతోషంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేశ్వాపురం గ్రామ ఉప సర్పంచ్ సాదం. రమేష్ మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లో తొలగించి వెలుగు నింపే పండుగని పేర్కొన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాళ్ల సొంత ఇంటి కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర కి మరియు సత్తుపల్లి నియోజకవర్గాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశవాపురం మాజీ ఉపసర్పంచ్ రావూర్ ఇజ్రాయిల్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి శ్రీకాంత్, శ్రీనివాసరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అమావాస్య సందర్భంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో చండీ హోమం



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ నవంబర్ 09/ అక్షరం న్యూస్:-

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. ఆలయ ఈవో పి. కిషన్ రావు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య హోమ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.ఈ సందర్భంగా లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ చండీ హోమం నిర్వహించారు. హోమ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపాల వెలుగులు

- పేదల జీవితాల్లో వెల్లివిరిసిన నయా కాంతులు
- సర్పంచ్ చింత పూల నరేందర్



చిగురుమామిడి/నవంబర్ 09, అక్షరం న్యూస్,

సొంతింటి కల నెరవేరితే ఆ ఆనందమే వేరు.. అది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు, తరతరాల పేదరికానికి చరమగీతం పాడుతూ వెలిగే జీవితం.ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంఇప్పుడు నిరుపేద కుటుంబాల ఇళ్లలో కొత్త వెలుగులను నింపుతోంద అని సర్పంచ్ చింతపూల నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ అన్నారు. ఇందుర్తి గ్రామం లో దీపావళి పండగ సంధ్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంతెన స్వప్న సాంబమూర్తి, నిడుగొండ రజిని రమేష్, చెలిమల సంధ్య సంపత్..... కు నూతన బట్టలు పెట్టి స్వీట్లు తినిపించి, క్రాకర్స్, చిచ్చుబుడ్డి, కాల్చుతూ దీపావళి వేడుకలు లబ్ధిదారుల ఇండ్లలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు బాల్ రెడ్డి, చింతపూల సాయన్న, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, ఎస్కే.ఉమ్మర్, అందే పూజ, స్వరూప, బాబు,మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, కాంగ్రెస్ నాయకులు బండోజు రాజేందర్, బురికి రాజయ్య, గంగి పెల్లి సురేష్, కిరణ్, మణి కంఠ, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కోతకు గురైన గుర్రాల చెరువు రహదారి..

- స్కూలు పిల్లలు, వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే, అధికారులకు గ్రామస్తుల విజ్ఞప్తి



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 09 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట నుంచి గుర్రాల చెరువు వెళ్లే రహదారి భారీ వర్షాలకు కోతకు గురై వాహనదారులకు ఇబ్బందిగా మారింది. మారుతీనగర్ దాటిన తర్వాత ఈదుల చెరువు సమీపంలో రహదారి చాలావరకు దెబ్బతింది. దీంతో అచ్యుతాపురం, మొద్దులగూడెం, నారంవారిగూడెం గ్రామాలకు వెళ్లే ప్రజలు, పాఠశాల వాహనాలు, ఇతర పెద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా స్కూలు వ్యానుల్లో ప్రయాణించే చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, గుర్రాల చెరువు గ్రామస్తులు కోరుతున్నారు.

భారీ వర్షానికి రహదారి ధ్వంసం

మొన్న కురిసిన భారీ వర్షానికి ఈదుల చెరువు సమీపంలో రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.


స్కూలు పిల్లలకు తప్పని ఇబ్బందులు

ఈ మార్గంలో అచ్యుతాపురం, మొద్దులగూడెం, నారంవారిగూడెం గ్రామాలకు వెళ్లే స్కూలు వ్యానులు రాకపోకలు సాగిస్తున్నాయి. రహదారి దెబ్బతినడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

వెంటనే మరమ్మతులు చేపట్టాలి

రహదారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారిని త్వరగా పునరుద్ధరించి ప్రయాణానికి అనుకూలంగా చేయాలని కోరుతున్నారు.

మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ కుటుంబ సభ్యులకు ఎంపీ కావ్య పరామర్శ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), నవంబర్ 09: రఘునాథపల్లి మాజీజడ్పీటీసీ సభ్యుడు బొల్లం అజయ్ ఇటీవల మృతి చెందడంతో, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం వారి నివాసానికి చేరుకుని బొల్లం అజయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు. అజయ్ మృతి పట్ల ఎంపీ విచారంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, లింగాజి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు

- యాదృచ్ఛికంగా పేరు ఇందిరమ్మ.
- అదే పేరుతో ఇంటి మంజూరు!
- ఇందిరమ్మ గాంధీ మరణించిన రోజే జననం..
- తల్లిదండ్రులు పెట్టిన పేరు ఇప్పుడు సొంతింటి రూపంలో సాకారం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వీరాభిమాని..
- కాంగ్రెస్ ప్రజాపాలనతో పేదల సొంతింటి కల
- నెరవేరిందన్న లబ్ధిదారు ఇందిరమ్మ.

మద్దూర్ / నవంబర్ 09 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే పండుగ. అయితే జుక్కల్ నియోజక వర్గంలోని సముందర్ తాండకు చెందిన ఇందిరమ్మ కుటుంబానికి ఈ దీపావళి మరింత ప్రత్యేకంగా నిలిచింది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కలతో ఎదురుచూసిన ఆమెకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో తన సొంత ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ జీవితంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మరణించిన రోజే తాను జన్మించానని, దీంతో తన తల్లిదండ్రులు ఆమె జ్ఞాపకార్థం తనకు ఇందిరమ్మ అని పేరు పెట్టారని ఆమె తెలిపారు. కాలక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో



తనకు కూడా అదే పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భావోద్వేగంగా పేర్కొన్నారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు, తనకు మంజూరైన ఇంటి పథకం పేరు ఒక్కటే కావడం తన జీవితంలో మరచిపోలేని అనుభూతి అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వీరాభిమానిగా ఉన్న ఇందిరమ్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల అవసరాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడం, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.జుక్కల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి జరుగుతోందని, నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరడం ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో చర్చనీయాంశంగా నిలుస్తున్నాయి.సొంతింటి గడపలో దీపాలు వెలిగించుకుని దీపావళి జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఇందిరమ్మ తెలిపారు. తనకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఒకవైపు ఇందిరమ్మ అనే పేరు.. మరోవైపు ఇందిరమ్మ ఇల్లు.. ఈ రెండింటి అనుబంధంతో సముందర్ తాండ ఇందిరమ్మ దీపావళి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సొంతింటిలో వెలిగిన దీపాలు ఆమె కుటుంబంలో కొత్త ఆశలకు ప్రతీకగా నిలిచాయి. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి తాళ్లపల్లి కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయం

- ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

ఓదెల/ నవంబర్ 09(అక్షరం న్యూస్)

కమ్యూనిస్టు పార్టీకి తాళ్లపల్లి కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆ కుటుంబం పార్టీ నిబద్ధతకు, క్రమశిక్షణకు నిదర్శనమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు.ఓదెల మండలం కనగర్తి గ్రామంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ సంతాప సభకు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత రమేష్ స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభ కు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎల్లయ్య అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. పెద్దపల్లి ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉండటానికి కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. తాళ్లపల్లి పోశాలు కుటుంబం ఇప్పటికీ కమ్యూనిస్టు పార్టీతో కొనసాగుతున్న చరిత్ర కలిగిందని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో తాళ్లపల్లి శంకరయ్య, మల్లయ్య, ఈ ప్రాంతంలో తాళ్లపల్లి లక్ష్మణ్, రమేష్ ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. రమేష్ క్యాన్సర్‌తో మృతి చెందడం పార్టీకి తీరని లోటని, ఎంతో బాధాకరమని అన్నారు.ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతిని కాపాడుకోవడం ఎంతో అవసరమని కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, కల్తీ నూనెలు, కలుషిత ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ సొంతంగా కూరగాయలు, పండ్లు పండించు కోవాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్యాన్సర్ నివారణ పై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ప్రభుత్వ ఉద్యోగులు కేవలం జీతాల కోసం పనిచేయకుండా తమ విధులపై లోతైన అవగాహన పెంచుకొని బాధ్యతయుతంగా వ్యవహరించాలని అన్నారు ఉపాధ్యాయులు పోలీసులు రెవెన్యూ మండల పరిషత్ అధికారుల తోపాటు ఇతర అధికారులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చే వాడే నిజమైన నాయకుడు అని పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మేధావుల జిల్లాగా ప్రత్యేక గుర్తింపు ఉందని తాళ్లపల్లి కుటుంబంలో



మానవతా దృక్పథం సమాజసేవ భావం ఉన్నాయని ప్రశంసించారు కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలను వైద్యులుగా తీర్చిదిద్ది సమాజ సేవకు అంకితం చేయడం అభినందనీయమన్నారు గతము నుండి తాళ్లపల్లి కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ పాల రామారావు సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎల్లయ్య సిరిసిల్ల మాజీ కార్యదర్శి గుంటి వేణు బెల్లంపల్లి టౌన్ సెక్రటరీ ఆడపు రాజమౌళి ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ స్వామి ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని అశోక్ కనగర్తి మాజీ సర్పంచ్ ఆది మధుసూదన్ రావు, చొప్పరి రాజయ్య సిపిఐ పార్టీ వివిధ పార్టీల నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి పౌరుడికి ఆర్థిక సేవలు అందించడమే లక్ష్యం

- నారాయణపురంలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- ప్రభుత్వ పథకాలు, బీమా సేవలపై గ్రామస్తులకు వివరాలు



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 9 / అక్షరం న్యూస్ :ప్రజలకు బ్యాంకింగ్, బీమా సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆర్థిక పథకాలను అర్హులందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక సేవల శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక సేవల సంపూర్ణ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి ఎస్‌బీఐ ప్రతినిధులు వివరించారు. అర్హతలు, ప్రయోజనాలు, పథకాల ద్వారా లభించే ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించారు.

బ్యాంకింగ్ వివరాల సవరణపై సూచనలు

రీ-కేవైసీ, సీ-కేవైసీ ప్రక్రియలు, నామినీ వివరాల సవరణ, ఆరోగ్య బీమా పాలసీల విధానాలను వివరించారు. బ్యాంకు ఖాతాల్లో వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల పాల్గొనడం

సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య, ఉపసర్పంచ్ ఆకుల శీను, గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు, గ్రామ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, బీమా పాలసీదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆదివారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్లు రామకృష్ణ,నవీన్, మీరా, ముదిగొండ

తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడిన దొంగలు

- **3 తులాల బంగారం, వెండి, నగదు అపహరణ**

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) నవంబర్ 09: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి నగదు,బంగారం,వెండి అభరణాలను దోచుకెళ్లిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది.ఈ ఘటనపై పోలీసుల కథనం ప్రకారం. మండలంలోని మంగళిబండ తండాకు చెందిన నునావత్ అంజయ్య కొన్నాళ్లుగా కుటుంబంతో కలిసి మండల కేంద్రంలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు.ఈ నెల 7న ఇంటికి తాళం వేసి కుటుం బంతో కలిసి హైదరాబాద్లోని తన చెల్లెలి ఇంటికి వెళ్లారు ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలోని 3 తులాల బంగారం ఆభరణాలు, 14 తులాల వెండి వస్తువులతో పాటు రూ.92 వేల నగదు అపహరించారు.హైదరాబాద్ నుండి ఆదివారం తిరిగి వచ్చిన ఆంజనేయులు కుటుంబం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం, బీరువా తెరిచి ఉండి, ఇంట్లో ఉన్న సామానంతా చిందరవం దరంగా పడి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితుడు ఆంజనేయులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా గత కొంతకాలంగా మండల కేంద్రంలో వరస దొంగతనాలతో జనాలు భయాందోళనకు గురవుతు న్నారు.మరోవైపు రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ సరిగ్గా చేయక పోవడం,నిఘా వ్యవస్థ పటిష్టంగా లేకపోవడం వల్లనే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి మండల కేంద్రంలో జరుగు తున్న దొంగతనాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లింగాపూర్‌లో కందుల పోచం జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : బీజేపీ రాష్ట్ర నాయకులు కందుల పోచం జన్మదిన వేడుకలు సోమవారం ఆయన స్వగ్రామమైన లింగాపూర్‌లో అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కందుల పోచం కేక్ కట్ చేయగా, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తన జన్మదిన వేడుకలను ఆత్మీయంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కందుల పోచం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోడకుంట సుభాష్, తడగొండ నర్సయ్య, కొట్టె నరేష్, కొల్లూరి లక్ష్మణ్, బియ్యాల మహేందర్, వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, మీడివెల్లి అంజనీప్రసాద్, గోలివాడ శ్రీనివాస్, మాడ ప్రభాకర్ రెడ్డి, ఎరుగొండ తిరుపతి, దీపక్, లక్ష్మణ్, వివేక్, సమ్మునాయక్, సతీష్, కళ్యాణ్, అరుణ్, నవీన్, రాజు కుమార్, రాజేష్ తదితరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముళ్ళపాటి వారి ఇంట్లో ఘనంగా దీపావళి సంబరాలు..

- **వైరా మునిసిపల్ తొలి వఐవైస్ చైర్మన్**
- **ముళ్ళపాటి సీతారాములు మునిసిపల్ కౌన్సిలర్**



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

ముళ్ళపాటి విజయలక్ష్మి నివాసంలో దీపావళి పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైరా పట్టణ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలి.వైరా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు .

టీపీసీసీ మీడియా ప్యానలిస్టుగా రామగుండం
ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ నియామకం

- **పత్రికా సమావేశాలు, టీవీ చర్చల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గళం వినిపించే బాధ్యతలు**

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) మీడియా ప్యానలిస్టుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మీడియా, ప్రచార విభాగం అధ్యక్షుడు పవన్ ఖేరా ఆదేశాల మేరకు టీపీసీసీ మీడియా విభాగంలో నూతన నియామకాలు చేపట్టారు. ఈ మేరకు టీపీసీసీ మీడియా, ప్రచార విభాగం ఛైర్మన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నవంబర్ 9న ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకాలలో భాగంగా పత్రికా సమావేశాలు, టెలివిజన్ చర్చల్లో కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, రాజకీయ అంశాలను ప్రజలకు వివరించేందుకు మీడియా ప్యానలిస్టులను నియమించారు. ఇందులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు చోటు కల్పించడం విశేషం. దీంతో రాష్ట్రస్థాయి మీడియా వేదికలపై కాంగ్రెస్ పార్టీ తరఫున రామగుండం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఆయనకు లభించింది.మొత్తం 16 మందిని మీడియా ప్యానలిస్టులు గా నియమించగా, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్డంకి దయాకర్, వెముల వీరేశం, బీర్ల ఐలయ్య, జె. రామచంద్ర నాయక్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, టి. రామ్మోహన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మెదిపల్లి సత్యం, కుచుకుళ్ల రాజేష్ రెడ్డి, మాజీ విప్ అనిల్ ఎరవత్రి, మాజీ ఛైర్మన్ టి. బెల్లయ్య నాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. చరణ్ కౌశిక్ యాదవ్ ఉన్నారు.ఇదే ఉత్తర్వుల్లో ప్రస్తుతం టీపీసీసీ అధికార ప్రతి నిధులుగా కొనసాగుతున్న వారందరినీ సీనియర్ అధికార ప్రతినిధులుగా పదోన్నతి కల్పించారు. నూతన నియా మకాలు, పదోన్నతులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.రాష్ట్రస్థాయి కాంగ్రెస్ మీడియా విభాగంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు బాధ్యతలు అప్పగించడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్న వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

దీపావళి పండుగను పురస్కరించుకుని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాలుస్తూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా గడుపుతూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ప్రజలందరి జీవితాల్లో దీపావళి వెలుగులు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దీపావళి సంబరాలు....

- **వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రాజశేఖర్ నగర్, ఇందిరమ్మ కాలనీలో

ఆదివారం రాత్రి దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల వద్ద దీపావళి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దీపావళి పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, కాలనీలోని ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలకు సంబంధించిన పోస్టర్లను వార్డు ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ల గంగారావు, కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, డాక్టర్ కాపా మురళీకృష్ణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములు, చెరుకూరి కిరణ్, ముదిగొండ మహేష్, నవీన్, పోలూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు తమ న్యాయమైన హక్కుల సాధనకు ఐకమత్యంతో పోరాడాలి:మున్నూరుకాపు ప్రముఖుల పిలుపు..



ఖమ్మం/ టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

ఖమ్మంలో ఈనెల 15వతేదీన జరిగే వన సమారాధన నేపథ్యంలో సోమవారం మున్నూరుకాపు సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. న్యాయమైన హక్కుల సాధనకు,రాజ్యాధికారం కోసం మరింత ఐకమత్యంతో పోరాడాల్సి ఉందని మున్నూరుకాపు ప్రముఖులు స్పష్టం చేశారు.జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వెలిబుచ్చారు.ఖమ్మంలో ఈనెల 15వతేదీన ఆదివారం ఘనంగా జరుప తలపెట్టిన కార్తీక వన సమారాధన నేపథ్యంలో సోమవారం వసతిగృహం ఆవరణలో మున్నూరుకాపు సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది.సంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు మాట్లాడారు.ప్రభుత్వం జరిపించిన సర్వేలో మున్నూరుకాపులతో పాటు ఇతర బీసీ కులాల జనాభాను తక్కువ చేసి చూపించారని ఆవేదన వ్యక్తంచేశారు.యాదవ,మున్నూరుకాపు,కుర్మ,పెరిక,పద్మశాలి,చాకలి,మంగలి తదితరులకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం శోచనీయమన్నారు.నామినేటెడ్ పదవుల కేటాయింపులో బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వక్తలు విజ్ఞప్తి చేశారు.బీసీల జనాభాలో అత్యధికులుగా ఉన్న మున్నూరుకాపులలో మరింత ఐక్యతను, ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు గాను కార్తీక వన సమారాధనను జరుప తలపెట్టినట్లు వక్తలు చెప్పారు.ఖమ్మం శివారు చెరుకూరి మామిడి తోటలో ఈనెల 15వతేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు మొదలయ్యే సభకు, సాంస్కృతిక కార్యక్రమాలకు,వన భోజనాలకు కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా మున్నూరుకాపు ప్రముఖులు పిలుపునిచ్చారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, మాజీ అధ్యక్షులు,గౌరవ సలహాదారు పారా నాగేశ్వరరావు,గౌరవ సలహాదారులు పొదిల రవికుమార్, మెంతుల శ్రీశైలం, తోట రామారావు,ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్, కోశాధికారి మదూరి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు గీతా వెంకన్న,ఆకుతోట రాజశేఖర్,మాటేటి నాగేశ్వరరావు,మారిశెట్టి వెంకటేశ్వర రావు, కార్యదర్శి కుమ్మరకుంట్ల వెంకట నారాయణ, ఆర్గనైజర్ యాసా రామారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు తోట రమేష్,పట్టణ శాఖ అధ్యక్షులు పారా ఉదయ్ కుమార్,మహిళా విభాగం పట్టణ శాఖ అధ్యక్షురాలు కొలనుపాక రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వైరాలో ఘనంగా రైతు నేస్తం



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా వైరా మండలం సోమవరం క్లస్టర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ రైతులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు.రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, రైతు నేస్తం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాల గురించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు పట్టణ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు కట్ల రంగారావు బొర్ర రాజశేఖర్ పమ్మి అశోక్ దాసరి డానియల్ రైతులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనారిటీలకు అన్యాయం: కారేపల్లి ఉర్దూ స్కూల్ మూసివేతపై బిఆర్ఎస్ నేత బానోత్ సుందర్‌లాల్ ఆగ్రహం"



ఖమ్మం/కారేపల్లి నవంబర్ 9 (అక్షరం న్యూస్)

వైరా : సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి గ్రామపంచాయతీలో గల ఉర్దూ పాఠశాల మూతపడటంపై భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు బానోత్ సుందర్‌లాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యం మరియు వైఫల్యం వల్లే ఈ పాఠశాల మూతపడిందని ఆయన నేరుగా ఆరోపించారు. ప్రపంచ ఉర్దూ దినోత్సవం నాడే ఉర్దూ పాఠశాల మూతపడటం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ సుందర్‌లాల్ మాట్లాడుతూ, "ముస్లింలకు కాంగ్రెస్ పార్టీనే కేంద్ర బిందువు (సెంటర్) అని గొప్పలు చెప్పుకునే నాయకులు, ఇప్పుడు కారేపల్లిలో ఉర్దూ పాఠశాల మూతపడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు. ఓట్ల కోసం ముస్లిం మైనారిటీలను వాడుకునే కాంగ్రెస్ నాయకులకు, వారి పిల్లల చదువులు మరియు ఉర్దూ భాషా రక్షణపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.

మైనారిటీల విద్యా హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సుందర్‌లాల్ స్పష్టం చేశారు. తక్షణమే స్పందించి మూతపడిన ఉర్దూ పాఠశాలను పునఃప్రారంభించాలని, లేనిపక్షంలో మైనారిటీల పక్షాన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు సోమవారం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి) శంకుస్థాపన చేశారు. భూమా బాబు ఇంటి వద్ద నుండి ఐకెపి కార్యాలయం వరకు సుమారు 6 లక్షల వ్యయంతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్ సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొమ్మగాని రామనాథం, గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.


అన్నారుగూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వెలుగులు కార్యక్రమాలు చేపట్టాలనే పిలుపు మేరకు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గోవిందు విజయమ్మ ఆధ్వర్యంలో గోవిందు సురేంద్ర నూతన గృహం వద్ద ఈ కార్యక్రమాలు చేపట్టారు. గృహంలో దీపాలు వెలిగించి టపాసులు కాలుస్తూ ఆనందోత్సవాలు నడుము ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గడేసుల ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, పొన్నం కృష్ణయ్య, గోవిందు నరసింహారావు, కొత్తపల్లి దానయ్య, తాళ్ల అగస్టిన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తాళ్ల జోసెఫ్ ను పరామర్శించిన ఉప సర్పంచ్ చింటూ ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్ ను మంగాపురం ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ పరామర్శించారు. జోసెఫ్ కాలుకు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన నేపథ్యంలో సోమవారం అన్నారుగూడెం గ్రామంలో ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బానోతు బాలు బన్సీ లాల్ ,తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్‌కు వినోద్ రెడ్డి శుభాకాంక్షలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని విజయరమణారావు స్వగృహానికి చేరుకున్న వినోద్ రెడ్డి, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా విజయరమణారావు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల తక్షణ పరిష్కారానికి చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ విప్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే, స్థానికంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ప్రజా నాయకుడిగా విజయరమణారావు రాజకీయ ప్రస్థానంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని వినోద్ రెడ్డి ఆకాంక్షించారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్--2026 వాల్ పోస్టర్‌ను సోమవారం ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సురేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలోని అంశాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పరీక్షలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ జనగామ శ్రీవిష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు అరెల్లి లక్ష్మణ్, కార్యదర్శులు కె. లక్ష్మణ్, తీట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నాలా' పేరుతో రియల్టర్ల మాయాజాలం

- అనుమతులు లేని ప్లాట్లతో ప్రజలకు టోకరా
- ప్రజావాణిలో మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ వినతి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 2వ వార్డు,రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 518/4, 519లలో డీటీసీపీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేయాలని, అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టరేట్ పరిపాలన అధికారికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ గౌడ్ మాట్లాడుతూ సదరు సర్వే నెంబర్లలోని భూములు భూభారతి పోర్టల్‌లో ఇప్పటికీ వ్యవసాయ భూములుగానే నమోదై ఉన్నాయని,కేవలం నాలా ప్రక్రియ నడుస్తుండగానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ యజమానులు డీటీసీపీ లేదా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రజా అవసరాల కోసం కేటాయించాల్సిన 10 శాతం భూమిని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయకుండా,రేరా నిబంధనలను సైతం ఉల్లంఘిస్తూ రోడ్లు,కాంపౌండ్ వాల్ నిర్మించి ప్లాట్లు అమ్ముతున్నారని మండిపడ్డారు.డీటీసీపీ లేని ప్లాట్లను నాలా ఆధారంగా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు రావని,ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అక్రమ వెంచర్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించి,రెవెన్యూ అధికారుల ద్వారా నాలా ప్రక్రియను, సబ్ రిజిస్ట్రార్ ద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని,10 శాతం భూమిని పురపాలక సంఘం పేరిట బదలాయించేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే విజయరమణరావు జన్మదిన వేడుకలు

పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేకు కటింగ్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి వేడుకల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు, క్రికెట్ టోర్నమెంట్‌తో జన్మదిన సందడి నెలకొంది పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకుడు కర్రె నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, యువజన నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ మాజీ సుడా చైర్మన్ కొమిరెడ్డి నరేందర్‌రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నెట్‌ఫ్లిక్స్‌లోకి విజయ్ దేవరకొండ, రష్మిక 'రణబాలి'..

ఐదు భాషల్లో ఓటీటీ స్ట్రీమింగ్, రిలీజ్ డేట్ ఫిక్స్!

టాలీవుడ్‌లో క్రేజీ కపుల్‌గా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన తాజా చిత్రం 'రణబాలి'. వీరిద్దరూ జంటగా నటించిన తొలి సినిమా కావడంతో విడుదలకు ముందే ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదలకు సంబంధించి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఎన్ని భాషల్లో స్ట్రీమింగ్ కానుందో కూడా వెల్లడించింది. దీంతో థియేటర్లలో సినిమా చూడలేకపోయిన ప్రేక్షకులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'రణబాలి' నవంబర్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమా డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు సమాచారం బయటకు వచ్చింది. తాజాగా స్ట్రీమింగ్ తేదీని కూడా ఖరారు చేయడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.థియేటర్లలో విడుదలైన తర్వాత ఓటీటీలోకి వస్తున్న ఈ సినిమాను ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి చూసేందుకు ప్రేక్షకులు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా విజయ్, రష్మిక జంటను ఒకే సినిమాలో చూడాలనుకునే అభిమానులకు ఇది మంచి అవకాశంగా చెప్పొచ్చు.'రణబాలి' ఓటీటీ విడుదలకు సంబంధించి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ఈ సినిమా కేవలం తెలుగులోనే కాకుండా మొత్తం ఐదు భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. నెట్‌ఫ్లిక్స్ వెల్లడించిన వివరాల ప్రకారం తెలుగు ఒరిజినల్ వెర్షన్‌తో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. దీంతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులతో పాటు ఇతర భాషల సినీ అభిమానులు కూడా ఈ సినిమాను చూసే అవకాశం ఉంటుంది. విజయ్ దేవరకొండకు తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా ఇతర భాషల్లోనూ మంచి క్రేజ్ ఉంది. అలాగే రష్మిక మందన్నకు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఐదు భాషల్లో స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయం సినిమాకు మరింత ప్రేక్షకాదరణ తీసుకొచ్చే అవకాశం ఉంది. 'రణబాలి' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో నిర్మించారు. థియేటర్లలో ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.80 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఇప్పుడు ఓటీటీలో విడుదల కావడంతో మరింత మంది ప్రేక్షకులకు చేరువయ్యే అవకాశం ఉంది.

ఇండస్ట్రీలోకి రాకముందే ముక్కుకు సర్జరీ చేయించుకున్నా..

ఆసక్తికర విషయాలు బయటపెట్టిన జాన్వీ కపూర్!

బాలీవుడ్ అందాల తార, దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తన సినీ ప్రయాణానికి సంబంధిం చిన ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. సినిమాల్లోకి రావడానికి ముందు తన తల్లి శ్రీదేవి పెట్టిన కండిషన్లు, ఆమె ఇచ్చిన సలహాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అంతేకాదు. . ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడా నికి ముందే తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. తొలుత తాను సినిమాల్లోకి వస్తానంటే తల్లి శ్రీదేవి పెద్దగా ఆసక్తి చూపించలేదని, అయితే ఆ తర్వాత తన నిర్ణయానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.జాన్వీ కపూర్ తన తల్లి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి ఎప్పటికప్పుడు పలు సందర్భాల్లో మాట్లాడుతూనే ఉంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా తన కెరీర్‌కు సంబంధించి తల్లి ఇచ్చిన సలహాలను గుర్తు చేసుకున్నారు. తాను సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు ఆ విషయాన్ని మొదట శ్రీదేవికి చెప్పానని, అయితే ఆమె వెంటనే అంగీకరించలేదని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంటే సాధారణ విషయం కాదని, ఈ రంగంలోకి వస్తే జీవితాంతం నటనకే అంకితం కావాల్సి ఉంటుందని తన తల్లి చెప్పినట్లు వెల్లడించారు. ఈ వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, పూర్తి నిబద్ధతతో పనిచేయాల్సి ఉంటుందని శ్రీదేవి తనకు వివరించినట్లు చెప్పారు. మొదట్లో తనపై తల్లికి అంతగా నమ్మకం ఉండేది కాదని కూడా జాన్వీ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో జాన్వీ చెప్పిన మరో విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సినిమాల్లోకి రావడానికి ముందు తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు ఆమె వెల్లడించారు.

దక్షిణాఫ్రికా పర్యటనకు భారత మహిళా క్రికెట్ జట్టు..

డిసెంబర్ 9న టూర్ షురూ..!

భారత మహిళల క్రికెట్ జట్టు (×అఒఘు జౌశీఎవఅ జతీఅఎనెవ్ ఎఘుఎ) దక్షిణాఫ్రికా పర్యటన (ూశీబ్ష్ట ూటతీఅఘు ఎశీబతీ) కు సిద్ధమైంది. పర్యటనలో భాగంగా ఆతిథ్య జట్టుతో భారత్ ఒక టెస్టు (ూఅవ ఎవర్), మూడు వన్డేలు (ఏష్ట్రతీవవ ూాణ×ం), మూడు టీ20లు (ఏష్ట్రతీవవ ఎ20ం) ఆడనుంది. ఈ మ్యాచ్‌ల కోసం బీసీసీఐ (దీజజ×) జట్లను ప్రకటించింది. మూడు ఫార్మాట్లలోనూ స్మృతి మంధాన (ూఎతీఅఅ మీుఅఘుఅఘు) కెప్టెన్‌గా వ్యవహరించనుంది. డిసెంబర్ 9న గెబెర్హాలో ప్రారంభంకానున్న ఏకైక టెస్టు మ్యాచ్‌తో టూర్ మొదలవుతుంది.

టెస్టు జట్టు : స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలి వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), శ్రీ చరణి, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్,



నందిని శర్మ, జింతిమణి కలిత, సయాలీ సత్ఘరే.

వన్డే జట్టు : స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలి వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్, నందిని శర్మ, జింతిమణి కలిత, సయాలీ.

టీ20 జట్టు : స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలివర్మ (వైస్ కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, నికీ ప్రసాద్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి కమలిని (వికెట్ కీపర్), అనుష్క శర్మ, దీప్తి శర్మ, శ్రీ చరణి, ప్రేమ రావత్, అమన్‌జోత్ కౌర్, క్రాంతి గౌడ్, నందిని శర్మ, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, సయాలీ.

టూర్ షెడ్యూల్

డిసెంబర్ 9 -- ఏకైక టెస్టు
డిసెంబర్ 16 -- తొలి వన్డే
డిసెంబర్ 19 -- రెండో వన్డే
డిసెంబర్ 22 -- మూడో వన్డే
డిసెంబర్ 26 -- తొలి టీ20
డిసెంబర్ 29 -- రెండో టీ20
డిసెంబర్ 30 -- మూడో టీ20

టెస్టు క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన బంగ్లా బ్యాటర్ ముష్ఫికర్..!

బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 7000 పరుగులు పూర్తిచేసిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వెస్టిండీస్ తో సిల్హెట్ వేదికగా ఈరోజు ముగిసిన రెండో టెస్టు మ్యాచ్‌లో ముష్ఫికర్ ఈ మైలురాయిని చేరుకున్నాడు.

రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టుకు దూరంగా ఉన్న 39 ఏళ్ల ముష్ఫికర్.. రెండో టెస్టులో బరిలోకి దిగాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అతను 7000 పరుగుల మార్క్‌కు 43 పరుగుల దూరంలో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 34 పరుగులు చేసి అవుటయ్యాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో మ్యాచ్ ఐదోరోజు ఆటలో భాగంగా రోస్టన్ చేజ్ బౌలింగ్‌లో ఒక సింగిల్ తీసి 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఈ చారిత్రక మైలురాయిని అందుకున్నాడు.ఈ ఇన్నింగ్స్‌లో 49 పరుగులు చేసి అతను నాటౌట్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగుల లక్ష్యఛేదనలో 184/4 స్కోరు వద్ద ఉండగా వెలుతురు మందగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. దాంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. బంగ్లాదేశ్ తరఫున టెస్టుల్లో 5000, 6000 పరుగుల మైలురాళ్లను కూడా తొలుత అందుకున్నది ముష్ఫికర్



రహీమే కావడం గమనార్హం. ప్రస్తుతం రహీమ్ 7000 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో ఉన్న మోమినుల్ హక్ (5293) కంటే 1747 పరుగులు, ఇప్పటికే రిటైరైన తమీమ్ ఇక్బాల్ (5134) కంటే 1906 పరుగులు ఆధిక్యంలో రహీమ్ కొనసాగుతున్నాడు. 2005లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌పై టెస్టు అరంగేట్రం చేసిన ముష్ఫికర్ రహీమ్, బంగ్లాదేశ్ తరఫున అత్యధిక టెస్టులు ఆడిన ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు 107 టెస్టులు ఆడిన అతను, దేశం తరఫున 100 టెస్టులు పూర్తి చేసిన ఏకైక ఆటగాడు. ఇప్పటికే వన్డే, టీ20 ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన ముష్ఫికర్ కేవలం టెస్టు క్రికెట్‌లో మాత్రమే బంగ్లాదేశ్‌కు తన సేవలు అందిస్తున్నాడు.

మూడో వన్డేలోనూ గెలిచి..



ముంబై, నవంబరు 9 న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే వరుసగా రెండు వన్డేల్లో గెలిచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. మంగళవారం జరిగే మూడో వన్డేలోనూ గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగనున్న ఈ పోరులో ఆతిథ్య న్యూజిలాండ్‌కు చావోరేవో పరిస్థితి నెలకొంది. ఈ మ్యాచ్‌లో ఓడితే సిరీస్ చేజార్చుకోవాల్సి వస్తుంది. మరోవైపు కీలక ఆటగాళ్ల గాయాలతో సతమతమవుతున్న కివీస్‌కు భారత జట్టును అడ్డుకోవడం పెద్ద సవాలుగా మారింది.ఈ సిరీస్‌లో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. వారి ధాటికి కివీస్ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. తొలి వన్డేలో న్యూజిలాండ్‌ను 185 పరుగులకే పరిమితం చేసిన భారత బౌలర్లు.. రెండో మ్యాచ్‌లోనూ 134 పరుగులకే కుప్పకూల్చారు. ముఖ్యంగా రెండో వన్డేలో గుర్నూర్ బ్రార్ 30 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బతీశారు. మూడో వన్డేలోనూ ఇదే జోరు కొనసాగించాలని భారత్ భావిస్తోంది.మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్ విభాగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. రెండో వన్డేలో డారిల్ మిచెల్ (55), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (31) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ వైఫల్యంతో మిడిలార్డర్‌పై భారం పెరుగుతోంది. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్ ఈ మ్యాచ్‌లో బాధ్యత తీసుకోవాల్సి ఉంది. దీనికితోడు గాయాలు కివీస్‌ను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. కుడికాలి కండరాల గాయంతో సీనియర్ పేసర్ లాకీ ఫెర్గూసన్ చివరి రెండు వన్డేలకు దూరమయ్యాడు. రెండో మ్యాచ్‌లో హెల్మెట్‌కు బంతి తగలడంతో బ్లెయిర్ టిక్నర్ కూడా తదుపరి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం లేదు. అతడికి ఏడు రోజుల విశ్రాంతి అవసరమని వైద్య బృందం సూచించింది. దీంతో క్రిస్టియన్ క్లార్క్‌ను జట్టులోకి తీసుకున్నారు. కీలక బౌలర్లు దూరం కావడంతో కివీస్ బౌలింగ్ బలహీనపడే అవకాశముంది.భారత జట్టు కూడా బ్యాటింగ్‌లో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ 74 పరుగులతో జట్టును ఆదుకోగా.. రెండో మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఒక దశలో 113 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను కేఎల్ రాహుల్ అజేయంగా 26 పరుగులు చేసి ఆదుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండటంతో విజయం సాధించింది. ఈసారి బ్యాటర్లు సమష్టిగా రాణిస్తే భారత్‌కు మరో విజయం ఖాయమనే అంచనాలున్నాయి.సొంతగడ్డపై ఆడుతున్న న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. ఇప్పటికే టీ20 సిరీస్‌ను 2-3తో కోల్పోయిన కివీస్.. వన్డేల్లోనూ పరాజయం ఎదురుకాకుండా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత బౌలర్ల జోరుకు న్యూజిలాండ్ బ్యాటర్లు అడ్డుకట్ట వేస్తారా? లేక గిల్ సేన మరో విజయంతో సిరీస్‌ను సొంతం చేసుకుంటుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. తొలి రెండు మ్యాచ్‌లకు అంతరాయం కలిగించిన వర్షం మూడో వన్డేకు కూడా ఆటంకం కలిగించే అవకాశాలున్నట్లు వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి.

ఐపీఎల్ 2026 సూపర్ స్ట్రయికర్..

కొత్త కారు అందుకున్న వైభవ్ సూర్యవంశీ

పాట్నా: బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ.. తన ఆటశైలితో అందర్నీ ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్.. సూపర్ స్ట్రయికర్ అవార్డును గెలుచుకున్నాడు. దానిలో భాగంగా అతనికి ఓ కారును గిఫ్ట్‌గా ఇచ్చారు. 15 ఏళ్ల బీహారీ బ్యాటర్.. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇండియా జట్టుతోనూ బీజీగా ఉన్న వైభవ్.. దీపావేళి వేళ కొత్త కారును అందుకున్నారు. సూపర్ స్ట్రయికర్ అవార్డు కింద అతనికి టాటా సియారా ఎస్‌యూవీ అందజేశారు. ఫ్యామిలీతో కలిసి టాటా షోరూమ్ వెళ్లిన అతను ఆ కారును స్వీకరించాడు.

పసుపు రంగు టాటా కారును వైభవ్ తీసుకున్నాడు. పేరెంట్స్, సోదరులతో కలిసి అతను ఆ కారను అందుకున్నాడు. వాస్తవానికి వైభవ్ గ్యారేజీలో గిఫ్ట్‌గా వచ్చిన చాలా కార్లు ఉన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా సూపర్ స్ట్రయికర్ అవార్డు కింద వైభవ్ కు టాటా కర్వ్ ఈవీ కారును గిఫ్ట్‌గా ఇచ్చారు. 2026 ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ 16 మ్యాచుల్లో 776 రన్స్ చేశాడు.



ఆ టోర్నీ లో అతను 63 ఫోర్లు, 72 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్ గెలిచాడతను.

పాకిస్థాన్‌తో వన్డే మ్యాచ్.. అర్జున్ రాజ్‌పుత్ సెంచరీ

ఒమన్: ఆసియాకప్ అండర్-19 టోర్నీలో భాగంగా ఇవాళ పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత బ్యాటర్ అర్జున్ రాజ్‌పుత్(ూతీయబఅ ఛుయజూబ్) ఒంటరి పోరాటం చేశాడు. రాజ్‌పుత్ ఒక్కడే బ్యాటింగ్‌లో పాక్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. అల్ అమరాత్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో అర్జున్ రాజ్‌పుత్ సెంచరీ చేశాడు. అతను 85 బంతుల్లో 107 రన్స్ చేసి నిష్క్రమించాడు. అర్జున్ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి.

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు కలిసిరాలేదు. టాపార్డర్ బ్యాటర్లు అందరూ త్వరత్వరగా ఔటయ్యారు. ఓపెనర్ ఆర్యవీర్ సెహ్వాగ్ 22 రన్స్ చేశాడు. అయితే మిడిల్ ఆర్డర్‌లో వచ్చిన అర్జున్ మాత్రం తన సహజ శైలిలో బ్యాటింగ్ కొనసాగించాడు. పాక్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఒకవైపు వికెట్లు పడిపోతున్నా.. అర్జున్ మాత్రం బౌండరీలు బాదేశాడు. తాజా సమాచారం ప్రకారం ఇండియా అండర్ 19 జట్టు 38.2 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 181 రన్స్ చేసింది.




27 క్రీడలతో తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్

- డిసెంబర్ 11 నుంచి గేమ్స్
- హైదరాబాద్‌లో 22 రకాల ఆటల నిర్వహణ
- వేదికలుగా ఖమ్మం, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్




న్యూఢిల్లీ: తెలంగాణ ఆతిథ్యం ఇచ్చే 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (కేవైయూజీ)లో మొత్తం 27 పోటీ క్రీడలు, ఒక ప్రదర్శన (డెమోన్‌స్ట్రేషన్) క్రీడ ఉంటుందని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. సెయిలింగ్‌ను తొలిసారిగా ప్రదర్శన క్రీడగా చేర్చినట్లు వెల్లడించారు. డిసెంబర్ 11 నుంచి 12 రోజుల పాటు జరగనున్న మెగా ఈవెంట్‌లో మొత్తం 22 రకాల ఆటలకు హైదరాబాద్ వేదిక కానుంది. దాంతో పాటు ఖమ్మంలో ఆర్చరీ, హనుమకొండలో అథ్లెటిక్స్, కరీంనగర్‌లో జూడో, నిజామాబాద్‌లో టేబుల్ టెన్నిస్, మహబూబ్‌నగర్‌లో కబడ్డీ పోటీలు జరుగుతాయని మాండవీయ సోమవారం ప్రకటించారు. ఈ గేమ్స్‌లో తొలిసారిగా సాఫ్ట్‌బాల్‌ను పోటీ క్రీడగా చేరగా, రగ్బీ స్థానంలో ఆతిథ్య తెలంగాణ ప్రభుత్వం రోయింగ్‌ను ఎంపిక చేసింది.ఖేలో గేమ్స్ లో క్రీడలు: ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, గత్కా (మార్షల్ ఆర్ట్స్), జిమ్నాస్టిక్స్, హాకీ, జూడో, కబడ్డీ, కలరిపయట్టు, ఖో ఖో, మల్లాఖంబ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, సాఫ్ట్‌బాల్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, థాంగ్ తా (మార్షల్ ఆర్ట్స్), వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, యోగాసన.

హైదరాబాదీ బాడీబిల్డర్ వెంకటేశన్‌కు మిస్టర్ నేచురల్ వరల్డ్ టైటిల్



హైదరాబాద్: హైదరాబాదీ బాడీబిల్డర్ కే వెంకటేశన్ .. ఆదివారం లాస్ ఏంజిల్స్‌లో జరిగిన మిస్టర్ నేచురల్ వరల్డ్ బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్ గెలిచాడు. శాఖాహారి అయిన వెంకటేశన్.. స్వర్ణ పతకం గెలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ టుడేతో ఆయన మాట్లాడారు. గత ఏడాది కూడా స్వర్ణ పతకాన్ని గెలిచినట్లు ఈ సందర్భంగా 49 ఏళ్ల బాడీబిల్డర్ వెంకటేశన్ గుర్తు చేశారు. ప్రతి బాడీ బిల్డింగ్ పోటీ ఓ సవాల్ అని, ఇది కూడా అలాంటిదే అని, తాజా ఈవెంట్ చాలా ఎనర్జిటిక్‌గా జరిగిందని, కాంపిటీషన్‌లో ప్రతి ఒక్కరూ తీవ్ర పోటీ ఇచ్చారని వెంకటేశన్ తెలిపారు. జూబ్లీ హిల్స్‌లో ఉన్న వన్ ఫిట్‌నెస్ స్టూడియో కో-ఓనర్ మిస్టర్ కుమార్ మన్నావాకు వెంకటేశన్ కృతజ్ఞతలు తెలిపారు. నూరు శాతం శాఖాహార బాడీబిల్డర్ అని, ఆ దీక్ష, క్రమశిక్షణ, నిరంతర శ్రమను ప్రదర్శించడం వల్ల తన ఫిట్‌నెస్ సాధించినట్లు చెప్పారు.వృక్ష ఆధారిత జీవనశైలితోనూ మన ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించవచ్చు అని వెంకటేశన్ తెలిపారు. శాఖాహారిగా బాడీ బిల్డింగ్‌ను కొనసాగించడం చాలా కష్టమైన అంశమని, కానీ బాడీ బిల్డింగ్ కేవలం తన హాబీ మాత్రమే కాదు అని, అది నా ప్యాషన్, లైఫ్ స్టయిల్ అని వెంకటేశన్ తెలిపారు. డబ్బు కోసమో, పేరు కోసం ఈ పోటీల్లో పాల్గొనలేదని, బాడీ బిల్డింగ్‌ను ఇష్టపడుతానని, ఆ అనుభవం అమోఘమైందని, ప్రతి ఏడాది తనకు తానే ఛాలెంజ్ విసురుకుంటానన్నారు. కఠిన శ్రమ, సహనం, క్రమశిక్షణ, నమ్మకం వల్లే తాను పతకాన్ని గెలుచుకోగలిగినట్లు చెప్పారు.

భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్‌పై తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం సస్పెన్షన్



హైదరాబాద్: భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత షబ్బీర్ అలీపై తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ సస్పెన్షన్ విధించింది. అబ్బాస్ యూనియన్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రెసిడెంట్ హోదాలో షబ్బీర్ అలీ అనైతిక చర్యలకు పాల్పడినట్లు తేలింది. ఏడాది పాటు అతనిపై వేటు వేశారు. అబ్బాస్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రెసిడెంట్ హోదాలో షబ్బీర్ క్రమశిక్షణ ఉల్లంఘనలకు పాల్పడ్డారు. టీఎఫ్ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్, టెక్నికల్ కమిటీ మీటింగ్, జనరల్ బాడీ మీటింగ్‌లో షబ్బీర్‌పై చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జీ ఫాల్గుణ తెలిపారు.సంతోష్ ట్రోఫ్ కోసం తెలంగాణ జట్టుకు కోచ్‌గా షబ్బీర్‌ను నియమించారు. అయితే ఆ నియామక సమయంలో ఏఐఎఫ్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తన వద్ద ఏఎఫ్‌సీ బీ లైసెన్స్ సర్టిఫికేట్ ఉన్నట్లు ఆయన చెప్పారు. ఆ సమాచారం ఆధారంగానే షబ్బీర్‌ను కోచ్‌గా నియమించినట్లు టీఎఫ్ఏ పేర్కొన్నది. కానీ బెంగళూరులో సంతోష్ ట్రోఫీ జరుగుతున్న సమయంలో షబ్బీర్‌ను కోచ్‌గా ఏఐఎఫ్ఎఫ్ అంగీకరించలేదు. ఏఎఫ్‌సీ బీ లైసెన్సు సర్టిఫికేట్ అతని వద్ద లేదని గ్రహించామని ఫాల్గుణ తెలిపారు.షబ్బీర్ క్రమశిక్షణా ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలింది. షబ్బీర్‌కు కోచింగ్ సామర్థ్యం లేదని ఆరోపణలు రావడంతో తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం ఆయన్ను సస్పెండ్ చేసింది. రూల్స్‌కు వ్యతిరేకంగా పలు క్రీడా సమావేశాలకు కూడా షబ్బీర్ హాజరైనట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609